ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

25.08.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతరిక్ష రంగంలో తాము చేపట్టిన సంస్కరణల వల్ల దేశంలో యువతకు ప్రయోజనం కలిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. రాజకీయ నేపథ్యంలేని యువత రాజకీయాల్లోకి రావడంవల్ల దేశ భవిష్యత్తు మారుతుందని ప్రధానమంత్రి ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో అన్నారు.

3. యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ వచ్చే ఏడాది ప్రారంభిస్తామని తెలంగాణ యువత ఒలంపిక్స్ లో పాల్గొనేలా అంతర్జాతీయ కోచ్ లతో శిక్షణ ఇప్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

4. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మన్ కీ బాత్

దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వికసిత భారతదేశ పునాదిని బలోపేతం చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ భాగంలోని శివ-శక్తి స్థలంలో విజయవంతంగా ల్యాండ్ అయిందని, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని నరేంద్ర మోదీ ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో గుర్తు చేశారు.

BYTE

అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల దేశంలోని యువతకు ప్రయోజనంకలిగిందని ప్రధానమంత్రిఅన్నారు. ఈ సందర్భంగా స్పేస్ టెక్ స్టార్ట్ అప్ GalaxEye ని ప్రారంభించిన ఐఐటీ-మద్రాస్ పూర్వ విద్యార్థులతో మోదీ ఫోన్ లైన్ లో సంభాషించారు.

BYTE

రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువతను రాజకీయ వ్యవస్థతో అనుసంధానించాలని ఈ ఏడాది ఎర్రకోట నుంచి తాము ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన వస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని యువత రాజకీయాల్లోకి రావడం వల్ల వారి అనుభవం, ఉత్సాహం వికసిత భారతదేశ లక్ష్యాన్ని సాధించడానికి దోహదపడతాయని, వారు వేసే అడుగు వారి

భవిష్యత్తును, దేశ భవిష్యత్తును కూడా మారుస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

BYTE

ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా - పూరా దేశ్ తిరంగా ప్రచారం పతాక స్థాయికి చేరడం సంతోషం కలిగిస్తోందని, హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో కూడా ఐదు కోట్లకు పైగా సెల్ఫీలు పోస్ట్ అయ్యాయని, ఈ ప్రచారం మొత్తం 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' ను ఆవిష్కరించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

BYTE

దేశంలో అనేక స్టార్టప్ టీమ్‌లు పర్యావరణాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలలో పాలుపంచు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని ప్రధాన మంత్రి అన్నారు. బొమ్మల రీసైక్లింగ్ కూడా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని, పిల్లలు కొంతకాలం వాడి వదిలేసిన బొమ్మలను రీ సైక్లింగ్ తో వాటిని ఉపయోగించే ప్రదేశాలకు విరాళంగా ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

BYTE

ఈ నెల 19వ తేదీన ప్రపంచ సంస్కృత దినోత్సవం జరుపుకున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని అనేక దేశాల్లో సంస్కృత భాషపై వివిధ రకాల పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయని, సంస్కృతాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు నిరంతరం కొనసాగాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

BYTE

జీవితాల్లో ఫిట్‌నెస్‌కు చాలా ప్రాముఖ్యత ఉందని, ఫిట్‌నెస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఫిట్ ఇండియా ప్రచారం సత్ఫలితాలు ఇస్తోందని, ఆరోగ్యంగా ఉండటానికి యోగా, చిరుధాన్యాలకు ఇప్పుడు ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు.

BYTE

పిల్లల ఆరోగ్యం కోసం వారికి పౌష్టికాహారం అందించడం దేశం ప్రాధాన్యత అని, నూతన విద్యా విధానానికి పౌష్టికాహార ప్రచారాన్ని అనుసంధానం చేసి నిర్వహిస్తున్న 'పోషణ్ భీ- పఢాయీ భీ' ప్రచారం పిల్లల సమతుల అభివృద్ధిపై దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు.

BYTE

ఈ నెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వర్షాకాలం సందర్భంగా 'క్యాచ్ ద రెయిన్ మూవ్‌మెంట్'లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. 'ఏక్ పేడ్ - మా కే నామ్' ప్రచారం లో భాగంగా ఎక్కువ చెట్లను నాటాలని కోరారు.

పారిస్‌లో త్వరలో జరిగే పారాలింపిక్స్ లో పాల్గొనే. మన దివ్యాంగ క్రీడాకారులను #cheer4bharatతో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

రియాక్షన్స్

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన

అనౌన్స్మెంట్స్

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

స్పెన్షన్ స్కీం- రియాక్షన్స్

కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ పట్ల జీవిత బీమా సంస్థ కరీంనగర్ డివిజన్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ డివిజన్ ఉద్యోగులు వెంకట రమణ, రామ్ మోహన్ రావు ఆకాశవాణి ప్రతినిధి సంపత్ కుమార్ తో మాట్లాడుతూ... BYTES

సిఎం హైడ్రా

హైడ్రా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. శ్రీమంతులు తమ విలాసాల కోసం ఫాంహౌస్ లు నిర్మించుకుని వ్యర్థాలను చెరువుల్లోకి వదులుతున్నారని ఆయన అన్నారు. చెరువులను కబ్జా చేసే వారిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.

క్రీడలు- సి ఎం

రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, యువతను క్రీడలవైపు మళ్లించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి తెలిపారు. ఒలంపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే ఏడాది ప్రారంభిస్తామని, అంతర్జాతీయ స్థాయి కోచ్ లను తీసుకొచ్చి క్రీడలకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. (SDP)

ఆసిఫాబాద్-ప్రాజెక్టులు

ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ మండలాల్లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో కొమరం భీమ్, వట్టివాగు ప్రాజెక్టులకు వరద నీరు వస్తోంది. దీనితో అధికారులు రెండు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. అందువల్ల కొమరం భీం , వట్టి వాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంజనీరింగ్ అధికారులు సూచిస్తున్నారు.(PTC)

వర్షాలు

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. (DESK)

హాస్టల్స్- సి ఎస్

హాస్టళ్లలో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు నెలకోసారి హాస్టళ్లలో నిద్ర చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తే అక్కడి పరిస్థితులు మెరుగవుతాయని చెప్పారు. ప్రతి నెలా కలెక్టర్లు చేపట్టే కార్యక్రమాల్లో హాస్టల్స్, స్కూళ్ల సందర్శన, నిద్ర చేయడం వంటివి ఉండాలని స్పష్టం చేశారు. (DESK)

ఆసిఫాబాద్ - అంగన్వాడీ

ఆసిఫాబాద్ జిల్లాలోని అంగన్వాడీలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని దస్నాపూర్-2 అంగన్వాడి కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. (PTC)